ఆర్టు పిక్చర్ ఆల్బములు
GERG BOOK DEPOT,
Anarkali (A. P.) Lahore.

ఆంధ్రపత్రిక.

ఈ చిత్రము!
1945-46 క్యాలండర్
KHARKHANA NAYA SONA,
Anarkali (A. M.) LAHORE. 4 (2-57)

The Andhra Patrika, Madras. Regd. No: 1118. Vol 32. TUESDAY. 14th August, 1945. No. 114. వెల ఒకఅణా. Founder : K. Nageswara Rao.

జపాన్ సమాధానంకోసం ప్రపంచప్రజల నిరీక్షణ

"భారతస్వాతంత్ర్యాన్ని నిరోధించేది కాంగ్రెస్"!

బొంబయిసభలో జిన్నాగారి ప్రలాపం

"నిర్మాణకార్యక్రమంకాదు; ముస్లిం విధ్వంసక కార్యక్రమం"

బొంబాయి, ఆగస్టు 12: లీగ్ ఎన్నిక నిధికై పోగుచేసినవిరాళ నన్నాన్ని జిన్నాకు సమర్పించే సందర్భాన, నేడొక పెద్ద ముస్లిం సమావేశ మిక్కడ జరిగినది.

ముస్లింలీగు మీద కాంగ్రెసు చేసిన ద్రోహారోపణ అసమర్థమనీ, ఇదంతా కాంగ్రెసుకున్న "స్టంట్" అనీన్ని జిన్నా చెప్పారు.

జిన్నా ఇలా ఉపన్యసించాడు: ముస్లిం రాష్ట్రాలను ఏవిధంగానైనా సరే అఖిలభారత సమష్టి (యూనియన్)లోకి ఇరికించవలెనని వీరెన్నో పన్నాగాలు పన్నుతున్నారు. ...

రాబోయే కాంగ్రెసు ఉద్యమం

ఆచార్య కృపలానీగారి ఉపన్యాసం

బొంబాయి, ఆగస్టు 12: బొంబాయిలో జిన్నా హాలునందు విద్యార్థుల సమావేశంలో నిన్న సాయంకాలం అ. భా. జాతీయ మహాసభ ప్రధాన కార్యదర్శి యగు ఆచార్య జే. బి. కృపలానీగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

కాంగ్రెసు సంచలనం ప్రస్తుతం లేనందువల్ల స్తంభించినదని తలంపవద్దు. 1942 ఆగస్టునుండి రాజకీయ ఉద్యమం ...

గాంధిమహాత్ముడు రాజకీయ వేత్తలలో అసాధారణ మేధావి. అటువంటి గాంధీజీని దూషించి ఆయనకు అపవాదులను ఆరోపించారు. కాని మన స్వాతంత్ర్యోద్యమంలో ఆ మహనీయుడు మనకు లభించుట మనభాగ్య విశేషం.

ఇక కొన్ని గంటలలోనే మిత్రరాజ్యాలకు నిర్ణయం అందవచ్చునని సూచన

జపాన్ మంత్రివర్గ సమాలోచన

యుద్ధ సమాప్తి విషయమై అధికార ప్రకటనకు రెండు మూడు రోజుల విలంబనం?

లండన్, ఆగస్టు 13:

మిత్రరాజ్యాలు ప్రతిపాదించిన షరతులకు జపాన్ సమాధానం ఈరోజే (సోమవారం) రావచ్చు. స్విట్జర్లెండుకని ఉద్దేశించి టోకియో రేడియో బ్రాడ్‌కాస్టుచేసిన ఒక ప్రకటనను 12-వ తేదిరాత్రి చాలా పొద్దుపోయినతర్వాత లండనులో విన్నారు. ఈ ప్రకటనలోవున్న విశేషం. "మీ షరతులకు సమాధానంగా పంపదలచిన ముఖ్యసందేశం. ఇంకా మాచేతులలోకి రాలేదు. 13-వ తేదీ ఉదయానికి వస్తుందనుకుంటున్నాము."

యుద్ధం యథాప్రకారం సాగడమో, శాంతిపర్వతమో జపాను ప్రభుత్వం పంపించబోతున్న ఈ సమాధానంపై ఆధారపడి వుంటుంది. సమస్తప్రపంచమూ ఈ సమాధానంకోసం ఆదుర్దాతో నిరీక్షిస్తున్నది.

12-వ తేది రాత్రి అంతా జపాన్ మంత్రివర్గం సమావేశమైంది. నాల్గు అగ్రరాజ్యాల షరతులను ఆమోదించడమూ, నిరాకరించడమూ అనే అంశాన్నిగురించి ఈ సమావేశంలో చర్చించివుంటారు. అగ్రరాజ్య షరతులను అనుసరించి జపాన్ చక్రవర్తి మిత్రరాజ్య సర్వసేనాని అధికారానికి లోబడివుండవలసి వస్తుంది. ఈ పరిస్థితులలో పసిఫిక్ యుద్ధం యథాప్రకారంగా సాగుతూనేవున్నది.

రెండు, మూడు రోజులలో అధికార ప్రకటన

పసిఫిక్ యుద్ధం సమాప్తమైందనే అధికార ప్రకటన వెలువడడానికి ఇంకా రెండుమూడు రోజులు పట్టవచ్చునని వాషింగ్టన్‌నుంచి వైట్‌హౌసు ప్రకటన తెలియజేస్తున్నది.

జపాన్ పరాభూతమైందని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించినప్పుడే, దూరప్రాచ్య యుద్ధం అధికార పూర్వకంగా సమాప్తమైనట్లు పరిగణించవలసివుంటుందని ప్రెసిడెంట్ ప్రచారక శాఖ కార్యదర్శి చార్లెస్ జి. రాస్ పత్రికా విలేఖరులకు తెలియజేశాడు. 13వ తేదీ అర్ధరాత్రి (తెల్లవారితే సోమవారం అనగా) 12-40 గంటల మొదలు మధ్యాహ్నం 12 గంటల ...

భారత ప్రతిష్టంభన పరిష్కారం

అట్లీప్రభుత్వం కొత్తసూచన చేయునా?

కాంగ్రెసు వాదుల విశ్వాసం

నల్లగొండ, ఆగస్టు 11: బ్రిటనులో అట్లీ నాయకత్వాన కొత్తగా ఏర్పడిన కార్మిక ప్రభుత్వము భారత రాజకీయ ప్రతిష్టంభన పరిష్కరించుటానికి త్వరలోనే ఒక సూచన చేయవచ్చునని కాంగ్రెసు అగ్ర ...

... జపాను శరణాగతి చేయనున్నదనేవార్త కాంగ్రెసు వాదుల విశ్వాసమును బలపరచెనుగాని తగ్గించలేదు.

కౌసరాంగుకు ఆదివారం వెళ్లిగల పండిత నెహ్రూగారు ఆగస్టు 16 వ తేదీ నాటికి యిక్కడికి తిరిగి వస్తారు. అ. ప్రె.

"అటంబాంబుకంటే సత్యం బలీయమైనది"

దక్షిణాఫ్రికాలో ఆగాఖాన్ అభిభాషణ

ఐకమత్యం కలిగి ఉండమని భారతీయులకు సలహా

జోహానెస్బర్గు, ఆగస్టు 12: బ్రిటిష్ దక్షిణాఫ్రికాలో జోహానెస్బర్గు నగరములోని ట్రాన్స్‌వాలు ముస్లింలీగు సమావేశమునందు నేడు ఆగాఖానుగారు యిలా ఉపన్యసించారు.

ప్రస్తుతం రెండు శుభలక్షణాలు ఆశాజ్యోతులవలె కన్పిస్తున్నాయి. దక్షిణ ఆసియా ఖండంలో అరబ్బీ రాజ్యాలవారు సోదరభావంతో ఐక్యమగుటకు ప్రయత్నిస్తున్నారు. రెండవ శుభసూచన ఏదనగా, భారతదేశంలోని ప్రజలందరూ ఏకీభవించుటకు ప్రయత్నిస్తున్నారు.

... విభేదాలు కలుగగలవు. ఆర్థిక తారతమ్యములవల్ల పరస్పర స్పర్ధలు పెరుగుటకూడా తప్పు. ఇతరజాతులవారు మీచుట్టును పొంచియున్నారు. మీలోమీరు కలహిస్తే మీరు నష్టపడతారు. అటంబాంబుకంటె బలీయమైనది సత్యము.

మంచూరియాలో సోవియట్ల విజయాలు

జపాన్ బలాల విచ్ఛేదం

మాస్కో, ఆగస్టు 12: కొండలలోనూ, దట్టమైన అడవులగుండాను మంచూరియాలోకి చాలా దూరం చొచ్చుకొని పోతున్న మూడు సోవియటు సేనల ధాటికి తట్టుకో లేకుండా "క్వాంటుంగ్ సేన" అనే జపాను బలాలు విచ్ఛిన్నమై చిందరవందరగా పారిపోతున్నవి. ...

... వదిలివేస్తూ ఉపసంహరిస్తున్నారు. ఏవో కొన్ని స్థలాలలో మాత్రమే మొండిగా ప్రతిఘటిస్తున్నారు.

కొరియా ముట్టడి

సోవియటు యుద్ధనౌకలు వందలకొలది విమానాల సహాయంతో కొరియా రేవులపై దాడులు జరుపుతున్నవి. విమానాలు శత్రునావలను బాంబుచేయుటకు విహరిస్తున్నాయి.

సోవియటు బలాలు అమిత వేగంతో పురోగమించిన కారణమున శత్రుబలాలు విచ్ఛిన్నమై పోయెను. జపాను లొంగిపోనున్నదనే భావంకూడా శత్రు బలాల నిరుత్సాహానికి తోడ్పడినది. (రాయిటరు)

స్విట్జర్లెండుకు టోకియో రేడియో పిలుపు

13-వ తేదీ ఉదయం

లండను, ఆగస్టు 13: టోకియో రేడియో ...

బ్రిటనుకు రావలసిందని స్టాలిన్, చాంగ్‌లకు ఆహ్వానాలు?

లండన్, ఆగస్టు 12: ...

ధృవపడలేదు

స్టాక్‌హోం, ఆగస్టు 13: స్వీడిష్‌రాజు మధ్యవర్తిగా పనిచేయవలసిందని జపానువారు కోరారనే వార్త ధృవపడలేదు.

కమ్యూనిస్టులకు చియాంగ్ ప్రభుత్వానికి విభేదాలు

యెనాన్ సేనలకు జపాన్ సేనలు ఆయుధములను వప్పగించినవి

లండన్, ఆగస్టు 12: అంతర్యుద్ధమైనా లేదా విప్లవమైనా చైనాలో బహుశా సంభవించు నేమోయని భావింపబడుచున్నట్లు చైనా ముఖ్యపట్నమైన చుంకింగ్ నుండి అమెరికన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ విలేఖరి యీరాత్రి తెలిపాడు. చైనా జాతీయప్రభుత్వానికి ఉత్తర కమ్యూనిస్టులకు ...

ప్రజల ఆతురత

...

లేబరుపార్టీ వెంటనే పనిచేయవలెను

"ఇండియా టుడే సంపాదకీయం"

...

గుస్టావ్‌రాజు మధ్యవర్తి?

...

(2 వ పేజీ చూడుడు)

ఫ్రెంచి సోషలిస్టులకు లాస్కీ హితవు

బ్రిటిష్ అనుభవజ్ఞానముల ఫ్రాన్సు స్వీకరించగలదని ఆశ

ప్యారిసు, ఆగస్టు 12. ప్యారిసు నగరమందు ఫ్రెంచి సోషలిస్టు మహాసభ నేటి సాయంకాలం సమావేశమైంది. ఇంగ్లాండులోని బ్రిటిష్ కార్మికపక్షమునకు అగ్రాసనాధిపతులగు హెరాల్డ్ జే-లాస్కీ-గారు యీ సభకు విచ్చేసిరి. ఈ సభలో ...

... లియాన్ బ్లంగారి నాయకత్వము క్రింద మరొక పద్ధతిని అవలంబిస్తున్నారు. సోషలిస్టులకున్నూ కమ్యూనిస్టులకున్నూ ఒక ఒడంబడిక ఉంటే చాలుననిన్నీ ఆ ఒడంబడిక ప్రకారంగా కలిసి వ్యవహరించవచ్చుననిన్నీ వారూవీరూ ఒక్కటే సం...

... నార్వేలో సోషలిస్టులు కమ్యూనిస్టులు ఏకమైనారు. ... సంప్రతింపులు చాలావరకు సాగినవి. ఇటలీలో కూడా ఏకమగుటకు నిర్ధారించుకొనుచున్నది.

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వాడగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.



ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.
ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCVOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

ELECTION MANIFESTO

DR. Y. SUNDARA RAO, M.A., Ph.D., Vakil, Ongole, (Sometime Lecturer in Philosophy at P. R. College, Cocanada & The Madras Christian College) solicits the cordial help of all Registered Graduates of the Andhra University in the coming Bye-elections.

వేలము అమ్మకము

సముద్రమునుండి [illegible] దక్షిణ ఆఫ్రికా వాటిల్ బార్కు
(South African Wattle Bark)
సుమారు 5000 [illegible] మద్రాసు హార్బరులో [illegible] 18-8-45 తేదీ శనివారం ఉదయం 10 గంటలకు [illegible] వేలములో అమ్మబడును.

గ్యాలీ అండ్ కో,
లాయరు ఇన్సురెన్సు & గవర్నమెంటు [illegible]
ఆర్మీనియన్, [illegible]-మదరాసు.

ప్రకటన

[illegible] హా. భ. [illegible] మహారాజ్ శిష్యులు హా. భ. [illegible] మహరాజ్ 450 మంది భక్తులతో బదరీ నారాయణం, ద్వారకా, రామేశ్వరము, కాలినడక యాత్రచేసి, పండరీపురమునకు తిరుగుచున్నారు. మద్రాసుకు 13-వ తేదీ వస్తారు. ఆ దినం సాయంత్రము 4-30 గంటలకు పూనమల్లి హైరోడ్ నుండి చైనా బజార్ కు ఊరేగింపు జరుగును. గాదిగా మహరాజ్ 16, 17, తేదీలలో ఉపన్యసింతురు. ఉపన్యాసమునకు అందరు రాగోరుతాము.

యంత్రసామగ్రి అమ్మకము

1. 37 హా. ప. వెల్సుస్టార్టరు ఆయిల్ ఇంజను (టాంగేస్) హాట్ బల్బు, [illegible] అయినది. మంచి వర్కింగు కండిషనులో నున్నది, [illegible] ఇతర సామానులతో సహా.
2. 7.5 హా. ప. [illegible] ఆయిల్ ఇంజను, పంపుసెట్టుతో.
3. 24 హా. ప. నేషనల్ లాంపు స్టార్టింగ ఆయిల్ ఇంజను, [illegible] తో.
4. 30 హా. ప. [illegible] ఆయిల్ ఇంజను [illegible], మంచి కండిషనులో నున్నది.
5. [illegible] ఆయిల్ మిల్లుల బాల్ బేరింగు [illegible], సరిక్రొత్తది.
[illegible] క్రషర్లు (షుగర్ క్రేన్ క్రషర్లు), 9/7 [illegible].
[illegible] షాఫ్టింగు, పంపు, [illegible] ఫీడింగు పిస్టన్ [illegible] 1½"/2"/3", 1¼" [illegible] 12 గాలివరీ.
[illegible]:
ది మద్రాస్ మిల్లు స్టోర్సు,
302, లింగిచెట్టివీధి, జి. టి., మద్రాసు.
పోస్టుబాక్సు నెం. 174, జి. టి., మద్రాసు.
THE MADRAS MILL STORES,
302, Lighi Chetty St., G.T. Madras.
Post Box No. 174, G. T., Madras.

CATARACT

Try Degon's "EYE-CURE" (Regd. a guaranteed specific for CATARACT and all other eye-troubles. No risk. Thousand cured without operation. Safe, sure; world wide reputed and tested. Success guaranteed. Particulars free, Price Re. 3/- postage A. 1/2
KAMALA WORKS (AP),
Panchpota, BENGAL.

NF 1/10-2



"గృహాధికారిణిచేయు ఎన్నిక"

[illegible]

సపనల్
ఇన్కార్పొరేటెడ్ కంపెనీ లిమిటెడ్
1, [illegible] కలకత్తా.
మదరాసు [illegible] 363, [illegible]

గంటల పంచాంగము

పార్థివ సం॥ శ్రావణ శు॥ షష్ఠి 1945 సం॥ ఆగష్టు 14 మంగళవారం
[illegible] 12.41 [illegible] 6-52 [illegible] 1-6 [illegible] 2-23 కు.
శు॥ సప్తమి ఆగష్టు 15 బుధవారం
[illegible] 2 36 [illegible] 9-18 [illegible] 3-27 [illegible] 5-13 కు.



ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ శ్రావణ శు॥ షష్ఠి
మంగళవారము

వేవెల్ విధానం

"ఇప్పుడు ఉన్న నా ప్రభుత్వ వర్గము స్థిరముగాను, సమర్థముగాను వ్యవహరించుటకు తగిన బందోబస్తులను నేను చేసుకొనవలెను.........దేశములో ప్రజల శాంతిరక్షణాలకు భంగము కలుగని విధముగ పరిపాలనా చక్రము సాగుతూ ఉండవలసినదే."

సిమ్లా నాటకమునకు భరత వాక్యము పాడుతూ రాజప్రతినిధి వేవెల్ అన్నమాట లివి. మాట తప్పని మనిషి కనుక తన పరిపాలనాయంత్రమును అదేవిధముగ నడుపుచున్నారు!

కాని మరువవలసినదీ, మన్నించవలసినదీ ఉభయత్రా చాలా ఉన్నదని జూన్ 14 వ యావద్భారత దేశమునకూ చాటినందువల్లనూ, సిమ్లాసభ ముగింపు రోజున "ఇప్పటి సహాయ సహకార ధోరణినే ముమ్ముందూ కాంగ్రెస్ వారు అనుసరించెదరని ఆశించుచున్నాను." అన్నందుననూ, రాజకీయఖైదీల విడుదల, కాంగ్రెస్ సంఘములపై గల ఆంక్షల తొలగింపులకు వేవెలు సుముఖంగానే ఉన్నట్లు తనకు కన్పించిందని రాష్ట్రపతి ఆజాద్ ప్రకటించియున్నందునా అధికారులలో హృదయపరివర్తనము కలిగి ఉండవచ్చునని చాలామంది భావించినారు.

గాంధిజీకి సిమ్లానుంచి వర్ధాకు ప్రయాణం చేయుటకు ప్రత్యేక రైలును ఏర్పాటుచేయుట, సిమ్లాలోనే మరి రెండుమాసము లుండి ఆరోగ్యము పొందవలసినదని ఆజాద్ను కోరుట, ఇత్యాది "స్వల్ప" విషయములందు అత్యంత సౌజన్యమును ప్రదర్శించుటవల్ల ప్రముఖులు పలువురు లార్డ్ వేవెల్ సద్భావమును శంకించుట అపచారముగ కూడ భావించినారు! ప్రతిష్ఠంభనా పరిష్కారమునకు ఆయన చేస్తూ ఉన్న ప్రయత్నములకు భంగము కలుగకుండ పనులు జరిగించి విరమింపవలసినదని నాయకులు హెచ్చరించినారు.

కాని లార్డ్ వేవెల్ మనస్తత్వమును [illegible] గ్రహించినవారు సిమ్లా సభ కార్యక్రమము, అంతరంగిక విషయములు తెలిసినవారు మాత్రము లార్డ్ వేవెల్ మొదట ప్రకటించిన భావాలనూ, అనంతర చర్యలకూ చాలా వ్యత్యాసము ఉండనట్లు తలంచినారు.

ప్రాచ్యదేశీయుల సిద్ధాంతములకంటె సౌజన్యమును ప్రధానంగా [illegible]

[illegible] లార్డ్ వేవెల్ [illegible] లార్డ్ అలెన్బీ విధానమును [illegible] వ్రాసినాడు.

లార్డ్ అలెన్బీ అంటే లార్డ్ వేవెలుకు గల అభిమానమును బట్టీ, "ఈజిప్టులో లార్డ్ అలెన్బీ" అన్న గ్రంథంలో ఆయన విధానమును సమర్థించిన ధోరణినిబట్టి లార్డ్ వేవెల్ కూడా భారతదేశమున అభ్యుదయ విధానమును అనుసరించవచ్చునని ఆదిలోనూ, తిరిగి సిమ్లా సభానంతరమునూ ఆశించినారు. అందరికినీ ఆశాభంగమే కలిగినది.

రాజకీయఖైదీల విడుదల విషయమున నేమి, కాంగ్రెస్ పై నిషేధమును తొలగించు విషయమున నేమి, ఉరిశిక్షల నిలుపుచేయు విషయమున నేమి ఈయన అనుసరించిన విధానము తీవ్ర అసంతృప్తికే గాక, ఆగ్రహకారకమైనది.

బీహారు యువకుడు మహేంద్ర చౌదరిని ఉరితీసినారను వార్త చదివి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రకటించిన ఈ భావములే ప్రతి భారతీయుని హృదయముననూ ఉత్పన్నమైయుండుననుటకు సందేహము లేదు. "మరువవలసినదనీ, మన్నించవలసినదనీ లార్డ్ వేవెల్ కోరినాడు. భారతదేశముతో సమాన భాగస్వామ్యమును బ్రిటన్ కోరుతూ ఉన్నదని క్రొత్త ఇండియా కార్యదర్శి ప్రకటించినాడు. అంటే ఇక్కడ ఒక యువకుడు ఉరితీయబడితే అక్కడ బ్రిటన్ లో ఒక యువకుడు ఉరి తీయబడునా?......గాంధిజీ రాజప్రతినిధికి ఈ ఉరిని నిలుపుచేయవలసిందని కోరుతూ అనేక లేఖలు వ్రాసినాడు. కనీసం మానవత్వం పేరనైనా ఉరిశిక్షల ఉపసంహరించుకోవలసిందని మహాత్ముడు అడిగినాడు. ఉరిశిక్షలు విధింపబడినవారు నిజంగా నేరస్థులేఅయితే ఉరిమినహా మరే శిక్ష అయినా విధించవచ్చును గదా. నేరం మాటకు వస్తే ప్రభుత్వం మాత్రం నిష్కల్మషంగా ఉన్నదా? బెంగాలులో 20 లక్షల మంది అన్నాతురులై మరణించినందుకు మాజీవైస్రాయి లిన్లిత్గోకు శిక్ష విధింపబడవలదా? అది న్యాయం, ధర్మం కాదా?"

ఖైదీల సందరినీ వెంటనే విడుదలచేసి, కాంగ్రెస్ పై ఆంక్షను తొలగింపనిపక్షంలో పరిస్థితులు విషమించునని రాష్ట్రపతి హెచ్చరించియున్నారు. రాజప్రతినిధి పెడచెవిని బెట్టినాడు. చరిత్ర పునరావృత్తమగుచున్నది.

బ్రిటన్ లో కార్మిక ప్రభుత్వమేర్పడుటవల్ల ఈ కనీసపు పనులైననూ జరుగవచ్చునని తలంచినారు. మాంచెస్టర్ గార్డియన్ లాంటి బ్రిటిష్ లిబరల్ పత్రిక రాజకీయ ఖైదీల విడుదల, కాంగ్రెస్ పై నిషేధమును తొలగించుటకు ఏవిధమైన నిబంధనలు అక్కరలేదని ప్రకటించినది. బ్రిటిష్ కార్మిక ప్రభుత్వము తన ఇండియా విధానమును వెంటనే స్పష్టము చేయుట అవసరమని హెచ్చరించినది. కాని ఇండియా విషయములో క్రొత్తగా చెప్పక లిస్ట్ కార్మిక ప్రభుత్వానికేమీ లేదు. [illegible] ఈ వారం ముందర్లు [illegible] పత్రికా విలేఖరులకు [illegible] విషయములు [illegible] చేయుట లేదు. కార్మిక పక్షము [illegible] భారతీయులకు గల అభిమానము, [illegible] ప్రభుత్వముగ పరిణమించవచ్చును. [illegible]

[illegible] గాంధిజీ చేసిన హెచ్చరికను లార్డ్ వేవెల్,

[illegible] దరా? మహేంద్ర చౌదరి నేరము ఋజువుకాలేదని ప్రజలలో గల యభిప్రాయమును [illegible] గాంధిజీ ఇలా సూచించినారు: "మహేంద్రచౌదరి [illegible] మనలో లేడు. అయినా ఈ విషయమును మనము పూర్తిగా మరచిపోవుట కూడా తగనిపని. ప్రజాభిప్రాయముపై ప్రభుత్వమునకు [illegible] లక్ష్యము ఉండి, కేవలము తమకు గల పశుబలాశక్తిపై మాత్రమే వారు ఆధారపడియుండని యెడల ఇందు విషయమై ప్రజల కెంత ప్రమేయము గలదో వారికి గూడ అంత ప్రమేయమే గలదు......పక్షపాతము కించిత్తులేని న్యాయవాదుల సంఘము తప్ప ఎవరు నిజము కనుగొనగలరు? సమోన్నతమైన సాక్ష్యము పైనను ఒరిజినల్, అప్పీలు కోర్టుల తీర్పులపైననూ, వారు ఆధారపడి అట్లు చేయవలసియుండును."

ఈజిప్టులో హత్యాకాండ ఆరంభమైనప్పుడు బ్రిటిష్ వారందరూ ప్రతిక్రియ జరుపవలసిందని వాదించ చేయగా అలెన్బీ మనస్థైర్యమును విడనాడక అనవసర పౌర్జన్య ప్రయోగమునకు గడంగక ఉండినందుకు సంతసము వెలిబుచ్చిన లార్డ్ వేవెల్ భారతదేశములో ఇట్టి విధానమును అనుసరించుట వింతగానూ, విపరీతముగానూ కన్పించుట సహజము.

లండన్లో రవీంద్రవర్ధంతి

స్టాఫర్డుక్రిప్సు ఉపన్యాసం

లండన్, ఆగష్టు 11: సర్ స్టాఫర్డు క్రిప్సు అర్జంటు గవర్నమెంటుపని ఉండటము వలన నిన్న రవీంద్రనాథటాగూరు వర్ధంతి సభకు హాజరు కాలేకపోయినాడు. అందువల్ల ఆ సందర్భానికి ఆయన వ్రాసిన ఉపన్యాసము క్రిప్సు సతీమణి సభలో చదివింది.

"రవీంద్రనాథ్ గారు ఈ కాలపు కవులలో మహామహుడు. 1939 వ సంవత్సరములో ఆయన దర్శనము చేసినాను. ఆయన సాన్నిధ్యములో కలిగినంత దివ్యజ్ఞానము నా జన్మలో ఎన్నడూ నాకు కలుగలేదు. [illegible] జగత్తుయంతా [illegible]. ఆయన అంతిమ దశయందు [illegible] అయినప్పటికిన్నీ హిందూ [illegible] శక్తినంతా ధారపోసినాడు. హిందూ స్వాతంత్ర్య [illegible] ఆయన అనేక [illegible] వ్రాసినాడు.

[illegible] విషయములో [illegible] ఆయన చక్కగా గమనించి విమర్శించినాడు. అయితే ఇంగ్లీషు దేశములో ఉన్న [illegible] ఇంగ్లీషువారంతయూ నిర్వహించే [illegible] ఆయన తెలుసుకొన్నాడు. టాగూరు మహాకవి [illegible] నాయకులు ఈ ప్రపంచానికి ఎంతయో [illegible] ఉన్నారు."

ఇది స్టాఫర్డు క్రిప్సు ఉపన్యాససారాంశం. [illegible] ఇండియా మంత్రి పెథిక్ లారెన్సు [illegible] పంపించినారు. [illegible] సందేశములో [illegible] రవీంద్రనాథ టాగూరు [illegible] నా [illegible] చాలా [illegible] ఉన్నాను."

వర్ధాలో బి.ఎస్.మూర్తిగారు

హరిజనోద్ధరణ : గాంధిజీ హితవు

[ఆంధ్రపత్రికా విలేఖరి]

వర్ధా, ఆగష్టు 10. మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గ [illegible] బి. ఎస్. మూర్తిగారు మహాత్మునితో [illegible] మూర్తిగారు [illegible] బయలుదేరి [illegible] వారాల విషయంలో మహాత్మునకు తన [illegible] బి. ఎస్. మూర్తిగారికి తెలియజేశారు. [illegible] ప్రధానమైన సమస్యలను [illegible] గాంధిజీ అన్నారు. [illegible] నారు చేయవలసి ఉన్నదని, వారు ఆత్మవిశ్వాసంతో [illegible], కూడా గాంధిజీ తెలియజేశారు.



ఆంధ్ర సర్కిల్ కాంగ్రెసుసంఘాల యాజమాన్యాన జాతీయ వారోత్సవాలు: మద్రాసు మహాజనసభ హాలులో ఆగష్టు 12 వ తేదీ జరిగిన సూత్రయజ్ఞం.

మహాసభ ఆశయాలు

ముఖర్జీగారి ఉపన్యాసం

లక్నో, ఆగష్టు 12: నేటిరాత్రి గంగాప్రసాద్ మెమోరియల్ హాలులో జరిగిన మహాజన సమావేశంలో అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షులు డా॥ శ్యామ ప్రసాద్ ముఖర్జీగారు ఇలా ఉపన్యసించారు:

హిందూమహాసభ రాజకీయ స్వాతంత్ర్యానికి భారతదేశ ఐక్యతకూ పోరాడుతోంది. కనుక హిందూమహాసభ కూడా కాంగ్రెసుసంస్థలో ఒకభాగంగా ఉండేది; కాని కాంగ్రెస్ ఉపశమనమార్గాన్ని అవలంబించిన తరువాత మహాసభ విడిపడినది. భారతమాత అవిభాజ్యతను ఐక్యతను సంరక్షించే ప్రయత్నంలో ప్రభుత్వమూ, లీగు, కాంగ్రెసూ మూడు అడ్డువస్తున్నవి. దేశానికంతకూ ప్రాతినిధ్యం వహిస్తున్నామనే కాంగ్రెసు కూడా లీగు ఒత్తిడికి లొంగిపోయి, భారతమాతను కోతపెట్టడానికి అంగీకరించుటం దుర్నిరీక్ష్యంగా ఉన్నది. కాంగ్రెసు అన్ని సిద్ధాంతాలు త్యాగంచేస్తూ స్వాతంత్ర్య సమరంలో మునిగి ఉన్నప్పుడు లీగు గోడమీద పిల్లి వాటంగా చూస్తూ కూర్చుంది. అయినప్పటికీ కాంగ్రెసు తన లీగు-ఉపశమన మార్గాన్ని విడిచిపెట్టలేదు.

హిందువుల సంగతి కొక్కడానికి ప్రభుత్వము నిశ్చయించుకొన్నది. కమ్యూనల్ ఎవార్డు, ప్రత్యేక నియోజకవర్గాలు అనే ఈ రెండు ఆయుధాలతోను హిందువులు [illegible] అంతరింపచేయడానికి ప్రయత్నిస్తోంది.

వెనుకటి ఒక కార్మిక ప్రధానియే ఈ కమ్యూనల్ అవార్డు మనమీద విధించాడు. ప్రస్తుత కార్మికప్రభుత్వము ఏమి చేయనున్నదో ముందుకాని తెలియదు. ఇప్పుడు హిందువులలో 70 పాళ్లు జీవిస్తున్న ప్రాంతాలు కొన్నిటిని పాకిస్థాన్ పదము నేడు [illegible] ఈవిధంగా ప్రతిధ్వనిస్తోంది.

హిందూమహాసభ మతసంస్థ కాదు; హిందువులు ముస్లిములు ఒకే సమాధానానికి రావాలనే మహాసభ కోరిక; కాని హిందూ హక్కుల నాహుతిచేయడాని కంగీకరించదు."

వచ్చే ఎన్నికలలో హిందూమహాసభకు తోడ్పడవలసిందని ముఖర్జీగారు కోరారు. సంయుక్త నియోజకవర్గాలూ, వయోజన ఓటు హక్కు, అల్పసంఖ్యాకవర్గాలలో ప్రత్యేక స్థానాలు మొదలైన ముఖ్యలక్ష్యాలకు హిందూమహాసభ పోరాడుతోందనికూడా ముఖర్జీగారు చెప్పారు.

బ్రిటిష్కార్మిక విజయం

కార్మిక దినోత్సవం: శ్రీ రాజగోపాలాచారిగారి ప్రసంగం

చెన్నపురి, ఆగష్టు 13: బ్రిటిషుకార్మికులు కష్టపడి, ఒక్కటిగా నిలబడి, సంఘీభావముతో పనిచేసినందువల్లనే కలకాలము ఉద్దేశించిన ఫలముగలమని [illegible] విశ్వాసముతో ఉండి కొన్ని వందలవృద్ధ [illegible] 200 సనిక కుటుంబాలను [illegible], పదప్రాప్తులచే, సమప్రభుత్వమును స్థాపించ గలిగిరి. [illegible] కార్మికులు [illegible] ఏకీభావంలో మెలిగి వచ్చే స్వారాజ్య పోరాటంలో ముందుపరుసలో నిలబడినట్లయితే, మహాత్ముడు గెలవగలిగినట్లు భారత దేశంలోనూ కార్మిక కర్షక ప్రభుత్వము స్థాపించుట కష్టము కాదు" అని శ్రీ రాజగోపాలాచారిగారు ఆంధ్ర సర్కిల్ కాంగ్రెసు సంఘాల అధ్వర్యాన జాతీయ వారోత్సవాలలో [illegible] కార్మిక దినోత్సవ సందర్భము [illegible].

శ్రీ వి. వి. గిరిగారు అనివార్యకారణాల వల్ల రాలేకపోయినందున శ్రీమతి కమలా [illegible] అధ్యక్షత వహించిరి.

మద్రాసులో సూత్రయజ్ఞం

చెన్నపురి, ఆగష్టు 13: ఆంధ్ర కాంగ్రెసు సర్కిల్ కాంగ్రెసు సంఘాల యాజమాన్యాన నిన్న మధ్యాహ్నము మదరాసు మహాజనసభ హాలులో సూత్రయజ్ఞము జరిపిరి. నూలువడుకు పోటీలలో 20 మందిపైగా స్త్రీలు, పురుషులు, బాలికలూ పాల్గొనిరి. రెండు జట్లుగా రెండు అరగంటలు పోటీ జరిగెను. ఆంధ్ర ఖాదీ నిలయం మేనేజరు శ్రీ ఎడవల్లి సత్యనారాయణ, శ్రీ పోచిరాజు కృష్ణరావు, తమిళ ఖాదీనిలయం మేనేజరు సుందరంగారలు న్యాయమూర్తులుగ వ్యవహరించిరి. ఇందు శశకీర్తి అను 10 సం॥ల బాలిక చూపిన నేర్పరితనమును పలువురు ప్రశంసించిరి. పోటీలలో నెగ్గినవారికి ఉత్సవముల ఆఖరు రోజు 15 తేదీన బహుమతులు మద్రాసు మహాజనసభలోనే పంచిపెట్టబడును.

జాతీయ వారోత్సవాలు

మద్రాసు జిల్లా కాంగ్రెసు అసెంబ్లీ తీర్మానం

చెన్నపురి, ఆగష్టు 13: మద్రాసు జిల్లా కాంగ్రెసు అసెంబ్లీ కార్యవర్గసభ 10-8-45 తేదీన శ్రీ దామోదరరావుగారి యింట్లో సమావేశమై ఈ క్రింది తీర్మానము చేసెను.

భారత జాతీయ మహాసభ అధ్యక్షుని స్టేటుమెంటు ననుసరించి వ్రాసిన 8-8-45 తేదీ ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీ అధ్యక్షుల ఉత్తరము ననుసరించి నిషేధములున్న చోట సమావేశములు జరుపుటకు పోలీసు ఉత్తర్వులు పొందుట కాంగ్రెసు సిద్ధాంతమునకు వ్యతిరేకముగాన మద్రాసులో ఈ జాతీయవార సందర్భములో పోలీసు ఉత్తర్వులుపొంది ఏర్పరచు సమావేశములలో మద్రాసుజిల్లా కాంగ్రెసు అసెంబ్లీకి ఎట్టి సంబంధమూ లేదనిన్ని అట్టి సంబంధము ఉన్నట్లుచేసే ప్రకటనలు అధికారరహితములనిన్నీ ఇందుమూలముగా తీర్మానించబడినది.

జాతీయ వారోత్సవాలు

ఆంధ్ర సర్కిల్ కాంగ్రెసు యాజమాన్యాన 14 వ తేదీ సాయంత్రం 6 గం॥లకు విద్యార్థులు - మధ్యనిషేధ దినోత్సవం రాయపురం గాడిన్ సన్ [illegible] డా॥ ఆచంట లక్ష్మీపతిగారి అధ్యక్షతను జరుగును.

ఆంధ్ర విజ్ఞానసమితి

"14-8-45 తేదీ మంగళవారం సాయంకాలం 6 గంటలకు ఆంధ్ర విజ్ఞానసమితి భవనమున సుప్రసిద్ధ వైజ్ఞానికులు శ్రీ విస్సా అప్పారావు పంతులు గారు "[illegible]" గూర్చి యింగ్లీషులో ఉపన్యసించెదరు."

బిహార్ అష్టి ఖైదీల కుటుంబాలకు సహాయం

[illegible], ఆగష్టు 12: ప్రొ. బంగ్ నాయకత్వాన అష్టిగ్రామం [illegible] 50 మంది విద్యార్థులలో సగంమంది ఈదినం బిహార్ కు వెళ్లినట్లు తెలుస్తున్నది. ఈ విద్యార్థులు పై సందర్భాల్లో మరణశిక్ష ఇతర శిక్షలకు పాలై యున్న ఖైదీల కుటుంబాలకు సాధ్యమైనంతవరకు సహాయపడే ఉద్దేశ్యంతోనే నారు ఆ గ్రామాలకు వెళ్ళారట. (అ. ప్రె.)

అష్టిలోనూ 1942 స్వాతంత్ర్యపోరాటాన్ని ప్రభావించిన వీరుడు, రాజకీయ ఖైదీల కుటుంబాలకు ప్రతివారూ, [illegible] సమర్పించుకొని [illegible] చెప్పినారు. [illegible] కాంగ్రెసు [illegible] కార్యకర్తలు [illegible]

శ్రీ [illegible] ఆర్. [illegible] వారి దారికీ అధోముఖనేరం.

ప్రజల నిరీక్షణ

1 వ పేజీ తరువాయి

అప్పటి కప్పుడే [illegible] కోడానికి వీలుగా వార్తాపత్రికలను తెరిచేవుంచుతున్నారు.

యుద్ధం సమాప్త మవుతున్నదనే సంతోషంతో పికాడిలీ మొదలైన ప్రాంతాలలో జనసమూహాలు విజయకోలాహలం చేయసాగినవి.

"ఏమాత్రం నిజంకాదు"

"మిత్రరాజ్య సంధిషరతులను జపాను అంగీకరించిందనేవార్త ఏమాత్రం నిజం కాదు." అని వైట్ హౌసు ప్రకటన తెలియజేస్తున్నది.

జపాను షరతులు అంగీకరించిందనే తప్పుడు వార్త వెలువడిన 40 నిమిషాలకే ట్రూమన్ ప్రచారకశాఖ కార్యదర్శి చార్లెస్ రాస్ పత్రికా ప్రతినిధులను తన కార్యాలయానికి పిలిపించుకొని ఇలా తెలియజేశారు. "సంధిషరతులకు జపాన్ ఒప్పుకున్నట్లు ప్రెసిడెంట్ ట్రూమన్ కు వర్తమాన మేదీ రాలేదు. స్టేట్ డిపార్టుమెంటుకుగాని, విదేశాంగశాఖకుగాని, నౌకా యుద్ధశాఖకుగాని ఇలాంటి కబురే ఇంకారాలేదు.

పసిఫిక్ లో యుద్ధవిరామ ప్రకటన ఏదీ జరగలేదని రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

వర్తమానం రాలేదట

వాషింగ్టన్ లోని స్విస్ రాయబార కార్యాలయానికి తెల్లవారుజామున 3-30 గంటలకు జపానునుంచి ఇంకా వర్తమాన మేదీ రాలేదు. ఈ రాయబార కార్యాలయ ఉద్యోగస్థులు కొంతమంది రాత్రి అంతా డ్యూటీలో వుంటున్నారు.

ప్రమాదకరమైనది కాకపోయి నప్పటికీ తెలవని తలంపుగానే కోటలంకంపేర్పడినందువల్లనే జపాను లొంగుబాటు వర్తమానం రావడంలో ఆలస్యం జరుగుతున్నట్లు 12 తేదీన వైట్ హౌసులో జోస్యతకమైంది.

జపాను లొంగుబాటువార్త ఈపాటికి వస్తుందనే ప్రెసిడెంట్ ట్రూమన్ అనుకున్నాడు. పత్రికా విలేఖరులందరు తగిన జాగ్రతలో వుండవలసిందని చార్లెస్ రాస్ ముందుగానే చెప్పినప్పటికీ ఇప్పటివరకూ వర్తమానమేదీలేదు. ప్రెసిడెంట్ ట్రూమన్ తలుపులు బిగించుకొని తనగదిలో కూర్చొని వున్నాడు.

"మన సామ్రాట్ ఏ ఉత్తర్వును జారీచేస్తారో జాగ్రతగా గమనించండి," అని జపాన్ వార్తాపత్రికలు ప్రజలను హెచ్చరిక చేస్తున్నవి.

జపాన్ విదేశాంగమంత్రి షోగో చక్రవర్తి హిరోహితోను దర్శించినట్లు డోమీ న్యూస్ ఏజెన్సీ ప్రకటిస్తున్నదని అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ వార్త.

మిత్రరాజ్య సంధిషరతులకు జపాను ఒప్పుకుంటుందనే ప్రపంచమంది అభిప్రాయపడుతున్నది. ఇక ఒక రోజులో యుద్ధం పూర్తికావచ్చు. సోమవారం నాడు యుద్ధవిరామ ప్రకటన జరిగినట్లయితే, మంగళ, బుధవారాలు బ్రిటనులో సెలవు ఇవ్వడానికికూడా ఏర్పాట్లు జరిగినవి. యూరప్ యుద్ధం అంతమైనప్పటికంటే, ఇప్పుడు బ్రిటనులో ఎక్కువగా విజయకోలాహలం జరుగుతుందని తెలుస్తున్నది.

"ప్రస్తుత పరిస్థితి వాస్తవంగా ఘటనలలో [illegible] శక్యం కానంతే ప్రమాదభరితంగా వున్నది" అని టోకియో పత్రిక "యోమియూరి హోచీ" వ్రాస్తున్నది. ఈ క్లిష్టసమయంలో చక్రవర్తి ఆజ్ఞకై నిరీక్షించవలసినదిగా ప్రజలకు సలహా ఇస్తున్నది. ఇది ఇంకా ఇలాకూడా వ్రాస్తున్నది: "జపాను దేశప్రజలు జీవన్మరణాలమధ్య వున్నారు. జాతీయచరిత్రలో ఇది క్లిష్టసమయం. అంతరంగిక సంఘర్షణ ఏర్పడకుండా ప్రజలు చూసుకోవాలి."

జపాన్ మంత్రివర్గం 12 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు సమావేశం జరుపుతూనేవున్నది. జపాన్ న్యూస్ ఏజెన్సీ రాత్రి 10-30 గంటలకు "ఇప్పుడు చెప్పవలసినవిషయం ఏమీ లేదు" అని రేడియోలో ప్రకటించింది. జపాను తన సమాధానాన్ని స్విట్జర్లండుద్వారా పంపవచ్చు.

జపాను జవాబు[illegible] అందిన వెంటనే ప్రెసిడెంట్ ట్రూమన్ స్వయంగా ప్రకటించవచ్చునని వాషింగ్టన్ లోని రాయిటర్ విలేఖరి విలియం [illegible] వ్రాస్తున్నాడు. అతే ప్రెసిడెంట్ ఈ విషయాన్ని పత్రికా ప్రతినిధుల సమావేశంలోనే తెలియజేస్తాడో, లేక రేడియోలో ప్రసంగిస్తాడో తెలియవంలేదు.

జపాను లొంగుబాటు ఏదినంగా అయినా జరిగేనే వాషింగ్టన్ లో [illegible] తెలుస్తున్నది.

[illegible] జపాన్ [illegible] మిత్రరాజ్యాలద్వారా [illegible] ఒక పద్ధతిని [illegible]

[illegible] రాజ్య విలీన [illegible] జపాను చేత [illegible] సిద్ధ యున్నారు.

మీ సౌంపైన స్నానమునకు
కాంతి సోపు



స్వస్తిక్ ఆయిల్ మిల్సు లి.. బొంబాయి. 15

ఏజెంటు ఆఫీసు: 158 బి, బ్రాడ్వే, జి. టి., మదరాసు.



విద్యుచ్ఛక్తికి అత్యావశ్యకమైనది

విద్యుచ్ఛక్తిమయమైన ఈ దినాలలో విద్యుచ్ఛక్తి ఎక్కువగా రాగిమీద ఆధారపడియున్నది. ఇది అనాదినుండియు మానవులకు తెలిసిన లోహము. ఈలోహము లేకున్న దీపాలు, టెలిఫోన్లు, రేడియోలు, మోటారుకార్లు వగైరా లేకపోవును.

పారిశ్రామికాభివృద్ధికి రాగి అతి ముఖ్యమైనది. ఇది శాశ్వతమైనది. సులభముగా నశించిపోదు. చాలకాలము ఉపయోగపడును.

కడ్డీలు, రేకులు, తీగలు, బి. ఎస్. ఎస్., ఐ. ఆర్. ఎస్. ఆర్మీలకు వలయు నమూనాలకు తగినట్లు ఇటికసైజులో సప్లయి చేయగలము. రాగి, మరియు ఇనుము మిశ్రితముగాని లోహముల విషయమై ఇండియన్ మెటల్ సేల్స్ లిమిటెడ్, నవసారి ఛేంబర్స్, ఫోర్టు, బొంబాయి వారికి వ్రాయుడు.

K

కమాని మెటల్ ఇండస్ట్రీస్

మహోమెక్స్ పిల్సు

అనర్హైన దాంపత్యసౌఖ్యమునకు

హానిలేని మెరుపుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణ యౌవనమునకు పరిమాత్రలుగల ఒక పెట్టె చాలును. ఏ వయసువారైనా, యే సమయాన గూడా ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహోమెక్స్ పిల్సు" అనగా - పేరొందిన మార్కు మహోమెక్స్ ఫైట్ పిల్సు - ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నెందుకు పొందరాదు? ధర పెట్టె 1-కి రూ. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, నైనాబజారురోడ్డు, మద్రాసు.

1942 అరెస్టులకు వైస్రాయి కార్యవర్గ భారతీయసభ్యులే కారకులు

ఆంధ్రరాష్ట్రంకంటె స్వరాజ్యమేముందురాగలదు లేనిదే రాష్ట్రవిభజనకు అవకాశంలేదు

విశాఖపట్నం సభలలో ఆంధ్రకేసరి ఉపన్యాసాలు

విశాఖపట్నం, ఆగస్టు 10: "ఆంధ్ర రాష్ట్రంకంటె స్వాతంత్ర్యమే ముందు రాగలదు. స్వాతంత్ర్యం వచ్చినగాని రాష్ట్ర విభజనకు అవకాశం లేదని శ్రీటంగుటూరు ప్రకాశంపంతులుగారు నిన్న ఇచట మిసెస్ ఏ. వి. ఎన్. కళాశాలలోని 'ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థిసంఘ ప్రారంభోపన్యాసము చేస్తూ చెప్పారు. ఇటీవలలో ఆంధ్రరాష్ట్ర విషయమై యీ పట్నంలోనే మాట్లాడి తగూ తెచ్చుకున్నాను అయినా అభ్యర్థనని కోరికపైన కొంత చెప్పక తప్పింది కాదన్నారు.

పంతులుగారు సభకు రాగానే కాలేజి ప్రిన్సిపాల్ యస్. పార్థసారథినాయుడుగారు వారికి, వెంట వచ్చిన తెన్నేటి విశ్వనాథంగారికి స్వాగతం చెప్పి అధ్యాపకులను పరిచయంచేసి కాలేజి సంగతులు తెలిపారు. సభకు నిమ్మలసోమయాజులుగారు అధ్యక్షతవహించారు. సభ మొదట్లో యస్. పార్థసారథినాయుడుగారు ప్రకాశంగారిని విద్యార్థులకు పరిచయంచేసి ఆర్థిక పరిస్థితులు బాగుపడినచో కాలేజి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సౌకర్యాలు కల్గింపవీలగునన్నారు.

ప్రకాశంగారు ఉపన్యసిస్తూ కాంగ్రెస్ వారు మూడేళ్లు వరుసగా జైలులో ఉండుటం ఈ పాతికేళ్లలో నూతన పూర్వమన్నారు. విద్యావిధానమును గురించి ముచ్చటిస్తూ ఇప్పటి మార్పులు జరుగుతూనే ఉన్నవి. యికముందు ముందు ఎక్కువ మార్పులు కలుగగలవన్నారు. కాలేజిలో ఆడపిల్లలు కూడా చదువుకుంటున్నందుకు సంతసించారు.

స్వాతంత్ర్య విషయమై నిరుత్సాహపడవలసినది లేదు, నేడే స్వాతంత్ర్యం వచ్చిందనుకోవలెను. త్వరలోనే సంపూర్ణ స్వాతంత్ర్యం రాగలదని ప్రకాశంగారు నమ్మకంతో చెప్పారు. ఈ మూడేండ్లలోను విద్యార్థులు చేస్తూవచ్చిన సేవను గమనిస్తూనే ఉన్నానన్నారు.

ఆగస్టు తీర్మానం ఎంత ప్రధానమైనదో వివరించి విద్యార్థుల కర్తవ్యం గురించి మాట్లాడారు. విద్యార్థులకు రాజకీయాలలో పాల్గొన కూడదని తలిదండ్రులు అనుకుంటే పొరబాటు. ఇకముందు ముందు చిన్నపిల్లలకు ఉన్న పాలలో కూడా రాజకీయాలు నేర్పవలసి ఉంటుందన్నారు. గాంధీజీ చెప్పినట్లు 5 సంవత్సరాలు నడుచుకొని నిర్మాణ కార్యక్రమం చేసి ఉన్నట్లయితే యీ పాటికే స్వరాజ్యం వచ్చి ఉండేదన్నారు.

సభాధ్యక్షుని తుదిపలుకులైన తర్వాత జాతీయగానంతో సభ ముగిసింది.

గాంధిగ్రాంలో

సాయంత్రం 6 గంటలకు గాంధిగ్రామంలో సంధియా కార్మికులు, హార్బరు-పోర్టు కార్మికులుచేసిన సభలో ఉపన్యసిస్తూ కార్మికులకు ప్రమాణికత అవసరమన్నారు. ఇంగ్లండులో కార్మిక ప్రభుత్వం ఎలా యేర్పడిందీ వివరించి అలాగే ఇక్కడకూడా దేశ ప్రభుత్వస్థాపనలో కార్మికులు ముఖ్యపాత్ర వహించవలసి ఉంటుందన్నారు.

హిందీ పాఠశాల

ప్రకాశంగారు నిన్న వచ్చారు సాయంత్రం హిందీ పాఠశాలలో సత్కారం పొందారు, ప్రచారకుడు కృష్ణారావుగారు స్వాగతపత్రమిచ్చారు. చిన్నకోట నరసింహారావుగారు పంతులుగారి సేవలను ప్రశంసిస్తూ హిందీలో ఉపన్యసించారు. ప్రకాశంగారు వారలనందరను అభినందించారు.

చరఖా సంఘం

ఇక్కడి అఖిలభారత చరఖాసంఘం ఖాదీ భాండాగారమును చూచి పరిస్థితులు తెలుసుకున్నారు. నూలుమార్పిడి పద్ధతిని కూడా విక్రయం చేయుచున్నదన్నారు. భాండాగారం మేనేజరు గోపాల తిరుపతి రాజుగారు ప్రకాశంగారికి ఖద్దరుశాలువ బహూకరించారు.

బహిరంగ సభ

స్థానిక కాంగ్రెసు ఎసెంబ్లీ వారు తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతన టౌన్‌హాలువద్ద బహిరంగసభ ఏర్పాటుచేశారు.

ప్రకాశంగారు ఉపన్యసిస్తూ త్వరలోనే మూడు నెలలలోగా ఎన్నికలు జరుగగలవన్నారు. కాంగ్రెసుకు అఖండ విజయం తప్పదన్నారు. 1942 ఆగస్టు నిర్బంధాలను గురించి ముచ్చటిస్తూ వైస్రాయి కార్యవర్గంలోని భారతీయసభ్యులే అందుకు కారకులన్నారు.

ఉపన్యాసక్రమంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి విపులంగా మాట్లాడారు. హిందూ-ముస్లిం సమస్యను గురించి కమ్యూనిస్టులను గురించి కూడా [illegible]

గారు ప్రస్తావించారు. అందరూ భేదాలు మరచిపోయి సంఘభావంతో నడుచుకోవలెనని విన్నవించారు. తెన్నేటి విశ్వనాథంగారి వందనవాచకంతో సభ ముగిసినది.

ఈ దినపవజామున ప్రకాశంగారు విజయనగరం వెళ్ళారు.

రాయలసీమ హిందీ మహావిద్యాలయము

కసనూరులో ప్రారంభోత్సవం

కడప, ఆగస్టు 8: శ్రీ కె. కోటిరెడ్డిగారు కసనూరు గ్రామంలో 5 న రాయలసీమ హిందీమహావిద్యాలయమును ప్రారంభించారు. ఉదయం హిందీప్రచారకులు విద్యార్థులు జాతీయగీతాలు పాడుతూ, మహాత్ముని పటంతోను, జాతీయపతాకంతోను ఊరేగింపుచేశారు. ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘ ఆర్గనైజరు చిట్టూరి లక్ష్మీనారాయణశర్మగారు కోటిరెడ్డిగారికి స్వాగతం చెప్పి విద్యాలయ నిర్వాహకులను, గ్రామప్రముఖులను పరిచయం చేశారు. ఆం. రా. హిం. ప్రచార సంఘ కార్యదర్శి ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు సంఘం తరఫున రాయలసీమలో ఇంతవరకును జరిగిన హిందీ ప్రచారకృషిని వివరించి చెప్పారు. అనంతరం శ్రీ కోటిరెడ్డిగారు విద్యాలయం ప్రారంభిస్తూ తమకు గౌరవం చేసినందుకు కృతజ్ఞత తెలిపి కసనూరువంటి ఎక్కువమందికి తెలియని చిన్న గ్రామంలో హిందీ మహావిద్యాలయం ప్రారంభించడం సంతోషవిషయమన్నారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిజ్ విద్యాపీఠాలు మొదట ఇలా ఆరంభమైనవని తెలుపుతూ వాటివలెనే యిక్కడకూడా యీ విద్యాలయం వర్ధిల్లుతుందని నమ్మకం వెల్లడించారు. విద్యాలయ కార్యకర్తలను, హిందీ ప్రచారసభ వారిని శ్రీ కోటిరెడ్డిగారు అభినందించారు. విద్యార్థులుమంచి ప్రజాసేవకులుగా తయారుకావలెనని విశ్వసించారు.

జాతీయతకు, నిర్మాణకృషికి, హిందీభాషాసంగమునకు గల సాంబంధ్యమును వివరిస్తూ ఇటువంటి జాతీయసంస్థలు దేశంలో అభివృద్ధి కావలెనని కోటిరెడ్డిగారు చెప్పారు.

వందన సమర్పణాచకంతో సభ ముగిసినది.

కలకత్తా ఆంధ్ర సంఘం

కలకత్తాలోని ఆంధ్ర ఎసోసియేషన్ గౌరవ కార్యదర్శి పి. ఆర్. శర్మగారు ఇలా వ్రాస్తున్నారు:

ఈ సంఘము ఈ జూలై 3 న రిజిస్టరు అయినది. 1936 నుంచి ఇక్కడి ఆంధ్రుల సంఘంగా పనిచేస్తున్నది. స్వంతభవనానికై ప్రయత్నాలు జరుగుతున్నవి. ఆంధ్రులు తోడ్పడుతారని ఆశిస్తున్నాము. (చిరునామా: ఆంధ్ర ఎసోసియేషన్ 16, పార్క్ సైడ్ రోడ్, కలకత్తా.)

వర్తక ప్రముఖునికి జరిమానా

నంద్యాల, ఆగస్టు 4: ప్రకాశం కంట్రోలు ఆర్డరు ప్రకారము ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు, రాజా పెద సుబ్బాయుడు శ్రేష్ఠిగారిని విచారించి రు 300 లు జరిమానా వేశారు. సుబ్బాయుడు శ్రేష్ఠిగారు మ్యునిసిపల్ వైస్ ఛైర్మను, ఇక్కడి వర్తక ప్రముఖులలో ఒకరు.

శ్రీ॥ శే॥ ఆర్. శివరామకృష్ణన్ గారు

కర్నూలు, ఆగస్టు 10: ఈ జిల్లా సెషన్సుజడ్జి ఆర్. శివరామకృష్ణన్ గారు (ఐ. సి. యస్.) హృద్రోగంవలన నిన్న రాత్రి కాలంచేశారు.

కలరా

నిడ్రోలు ప్రాంతమున కలరా ప్రబలినది. ఆరోగ్యశాఖవారు వేసేటీకాలు ఆశాజనకంగా పనిచేయుచుండా వేస్తున్నందున అసలు వ్యాధినివారణ ఎలాఉన్నా ముందు యీ టీకాల మంజుముతో సుస్తీలు వొచ్చుచున్నవి. ఒక గ్రామంలో ఆపరేషన్ ద్వారా అనేకులకు టీకాలు వేస్తున్నందున జేనివ్యాధులు కలిగి అనేకులు బాధపడుచున్నారు.

నంద్యాల

ఎల్లమెట్ల కొండయ్య (చేరం క్లార్క్) గారి అధ్యక్షతను జూలై 31 న ప్రభుపాలకసంఘ ప్రారంభ సమావేశం జరిగింది. హౌస్ రసం సాం (సబ్ రిజిష్ట్రారు) గారు మ్యునిసిపల్ [illegible] ప్రతిని సభ్యులుచేయుటకు కోరిన దానిని సభ్యులు బలపరిచారు [illegible] లంప ఎదిరాగా ప్రతిని పంపు సమయమును [illegible] తీర్మానించారు.

మహేంద్రచౌదరి ఉరి

గాంధిమహాత్ముని అనుతాపము

సేవాగ్రాం, ఆగస్టు 11: మహేంద్ర చౌదరిని ఉరితీసిన విషయమై గాంధిమహాత్ముడు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు.—

మహేంద్రచౌదరిని ఉరితీయుటం ద తక్షింపవలెనని నాతో పాటు ప్రయత్నించిన వారందరు ఆతడు ఆగస్టు 7 తేదీన భాగల్పూరు సెంట్రలు జెయిలులో ఉరితీయబడినందుకు నిర్ఘాంతపోవుచున్నారని నే నెరుంగుదును. విషాదకరములగు యిట్టి సంఘటనలింకెన్ని యో జరుగునని వెనుకనున్నవారు తెలిసికొనవలసియుందురు. ఇట్టి ప్రతిఘటననుండి మనము నీతి నేర్చుకొనవలసియున్నది. కనుక, అమలు చేయబడిన ఈ మరణ దండనమునుండి యిప్పుడు మనము నిష్పాక్షికముగా నీతి నేర్చుకొనెదముగాక!

మొదటిది ప్రభుత్వమువారు. వారు చాలని రాజకీయ సంబంధమగు బందిపోటును ప్రతిబందిపోటు. రాజకీయములకు సంబంధించిన సర్వకాదు. బందిపోట్లు చేయుటయే పనిగా పెట్టుకొన్న చాలమంది దేశమునందలి రాజకీయ సంక్షోభమును తమ స్వప్రయోజనమునకై ఉపయోగించుకొనిరి. ప్రభుత్వము, నిజముగా జాతీయమైనను, విదేశీయమైనను, యిట్టి నేరములకు శిక్ష విధింపకుండ వదిలిపెట్టరు. ఈ సందర్భములో అధికారులు మహేంద్రచౌదరి యిట్టి బందిపోటులో చేరియుండెనని అభిప్రాయపడి, మరణదండనమును అమలుచేసిరి. మహేంద్రచౌదరిని ఉరితీసిరి.

ఇంక ప్రజలపక్షమున చెప్పవగిన దేమనగా: మహేంద్ర చౌదరి 25 ఏండ్ల యువకుడని వారనుచున్నారు. ఎట్టి బందిపోటులోను, స్వప్రయోజనమునకై చేసినదైనను సరే, లేక రాజకీయములకు సంబంధించినదైనను సరే, ఎట్టి బందిపోటులోను పాల్గొను ఉద్దేశ్యము అతనికి లేకుండెను. ఆతడు దాగుకొనియుండెను. బందిపోటు జరిగిన చాలకాలమునకు ఆతని విచారించి అనుమానాస్పదమైన సాక్ష్యముపై మరణదండన విధించిరి. సాక్ష్యమును, నిర్ణయమును అంగీకరించుట న్యాయమూర్తుల స్వీయ యిష్టానిష్టములపై ఆధారపడియుండెను. ఆసమయమున న్యాయమూర్తులు సర్వసామాన్యముగా పక్షపాతము కలిగియుండిరి. ప్రజల నమ్మకము వాస్తవమే యైనయెడల ఈమరణము, న్యాయస్థానములచే విధింపబడిన దురుచేయుపరింపుగ హత్యయగుచున్నది.

పక్షపాతము కించిత్తులేని న్యాయవాదులసంఘము తప్ప యెవ్వరు నిజము కనుగొనగలరు? నమోదైయున్న సాక్ష్యముపైనను, ఒరిజనల్, అప్పీలు కోర్టుల తీర్పులపైనను ఆధారపడి వారట్లు చేయవలసి యుందురు. ఉద్రేకమునకు మనము తావొసంగకుందుముగాక! మహేంద్ర చౌదరి యిప్పుడు మనలో లేడుగనుక ఈ విషయమును మనము పూర్తిగా మరచిపోవుటకూడ తగనిపని. ప్రజాభిప్రాయముపై ప్రభుత్వము నకుపయోగ్యమైనను లక్ష్యముప్పండి, కేవలము తమకుగల పశుబలాధిక్యతపై మాత్రమే వారు ఆధారపడి యుండనియెడల యిందు విషయమై ప్రజలకెంత ప్రమేయము కలదో వారికి గూడ అంతే ప్రమేయమే కలదు. ఇందు విషయమై వారు ప్రజలతో యేకీభవింప దగుదురు. (అ. ప్రె.)

మదరాసు రేడియో

ఆగస్టు 15 బుధవారం

(వి. యు యం. 211 మీ.) ఉ॥ 8-30, సా॥ 6-50 కే. వి. మల్లయ్య (నాగస్వరం). మ॥ 1-0; సా॥ 5-30 కే. దక్షిణామూర్తి ఓడువర్. మ॥ 2-10 ఆర్. రత్నన్. మ॥ 2-30 కే. వేదం. సా॥ 7-15; రా॥ 8-15 టి. జ్ఞానాంబాళ్. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 అపరాధులకు ప్రతిఫలము - రాజ్యవిచ్ఛేదము (తెలుగులో పి. ఆర్. రామచంద్రరావు ప్రసంగం) సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; రా॥ 8-30 వి సంతానమయ్య (ఫిడేలు) సా॥ 6-0, రా॥ 9-0 నాగమ్మకమల రా॥ 8-0 రికార్డులు. రా॥ 9-55 యూరోపియన్ సంగీతపు రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 13:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్స్ కోస్టా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిటో ఆఫీసువెల 77.0-0 79-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటు) 1-కి చెక్కురకం స్పాటుతేదు ఎక్సు పెల్లర్ (సేల్సుటాక్సుతో సహా) రు. 163-0-0 వెంటకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 21-4-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డెలివరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 200-0-0 చక్కెర: కాన్పూరు 52-9-1 53-0-4.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి (చిల్లరధరం) 52-0-0 పెట్టె బంగారు తులం 74 8 0. సిమవెండి తులము 100-కి (రెడి) 134 0 0 తులం వెండి 1-కి 1-6 0

మీ స్నేహితుడు బ్యాంకర్.



చందావేసిన మూలధనము రు. 4 కోట్లు
చెల్లింపబడిన మూలధనము రు. 2 కోట్లు
రిజర్వుఫండ్ 7½ లక్షలు

మీ వ్యాపారంగురించి ఇతరులకంటె మీకు యెక్కువగా తెలుసునని మేము గ్రహించినప్పటికీ, మీ వ్యాపారవిషయమునగాని మీ ఆర్థిక సమస్యలకు గాని ఒకప్పుడు మీకు హైటి సలహా గూడ అవసరమై వుండును.

సర్వకాల సర్వావస్థలయందు మమ్ము వుపయోగించుకొనుడని కోరుచున్నాము. ఈ బ్యాంకును మీ స్నేహితునిగా చూచుకొనండి. కావలసిన సౌకర్యములు ఏర్పాటు యిచ్చుటకు సిద్ధముగా వున్నాము.

ప్రపంచములో అన్నివైపులా యేజంట్లు వున్నారు.

THE UNITED COMMERCIAL BANK LIMITED

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.

జి. డి. బిర్లా: ఛేర్మన్.
జనరల్ మేనేజరు:—బి. టి. ఠాకూర్.
2, రాయల్ ఎక్స్ఛేంజి ప్లేస్, కలకత్తా.
బ్రాంచీలు, ఏజన్సీలు ఇండియాలో ముఖ్యమైన చోటులలో ఉన్నవి.

బ్రాంచి ఆఫీసు:	మెయిన్ ఆఫీసు:
సాహుకార్ పేట, మద్రాసు.	310-11 లింగిచెట్టివీధి, మద్రాసు.
బ్రాంచి మేనేజరు:	మెయిన్ ఆఫీసు మేనేజరు:
శ్రీ ఆర్. వేణుగోపాల్.	శ్రీ కె. ఆర్. కె. అయ్యంగార్.

తెల్ల కాగితము

కంట్రోలు ధరలలో

ఇప్పుడు సులభముగా లభించును

భారత పేపర్ మిల్లులనుండి, పరదేశపు దిగుమతుల నుండి సాధారణ ప్రజల ఉపయోగార్థము తెల్ల కాగితము ఇంతకుముందుకన్న యిప్పుడు ఎక్కువగా సప్లై చేయుటకు వీలైనది.

ఇంసమూలమున 1944 సం॥పు పేపర్ కంట్రోల్ (ఎకానమి ఆర్డర్) యొక్క కఠినత్వము చాలవరకు తగ్గించబడినది.

1939 సం॥లో టెక్స్టుబుక్ ప్రచురణ కర్తలకు యొసగబడిన కాగితములో నూటికి 50 మొదలు 80 పాళ్ళ వరకు ఇప్పుడు సప్లైచేయబడును. మరియు ఇతర విధముగా ఉపయోగించువారికి 1943 సం॥లో యొసగబడినదానిలో నూటికి 30 మొదలు 60 పాళ్ళవరకు సప్లైచేయబడును.

అత్యవసరమైన పనులకు కాగితమును ఉపయోగించువారు కంట్రోలు ధరలకు కాగితమును సులభముగా పొందగలరు. తెల్ల కాగితపు ఉపయోగమును తగ్గించినందువల్ల ఎంత క్షేమదాయకమైనదో దీనివల్ల తేటపడగలదు.

నిజమైన సంగతులను తెలుసుకొని మీ న్యాయమైనహక్కులను కోరుడు

మా దిల్లిలోని ఇండస్ట్రీస్ & సివిల్‌సప్లైస్ శాఖవారి ప్రకటన

AAA 408 TE

ఏమరోజులలో ఆశ్చర్యకరంగా నవయౌవనం ప్రాప్తిస్తుంది. అయితే యీ ఏడు రోజులలోను అతిజాగ్రతగా నిగ్రహంతో వుండవలెనే, మందులోని మహిమ వ్యర్థం కాకుండా. మొదటిరోజునే మీకు అద్భుతఫలితం కనిపిస్తుంది. మీరు దాన్ని శ్రద్ధగా వుపయోగించండి, కొన్ని సంవత్సరాలవరకు యౌవనోత్సాహాలలో ఏ లోపమూ కలగదు. ఇవి రెండు మందులు. వీటికి "రిజువైన్" అని పేరు. మందు మొదటి మోతాదే అద్భుతంగా పనిచేసి, సంపూర్ణమైన మార్పు కలుగుతున్నదా అనిపిస్తుంది.

మొదటిరోజునుంచే, యీ ఔషధగుణం ఆశ్చర్యకరంగా పొందుతారు. ఎర్రని, స్వచ్ఛమైన రక్తం శరీరమంతటా ప్రవహించి, నూతనోత్సాహం, బలం కలుగుతవి. ఈ ఔషధం ఆరోగ్యవంతులు సేవిస్తే, చిరకాలం తమయౌవనం నిలుపుకోగలుగుతారు

పూరా కోర్సుకు మందు వెల రు. 5. పోస్టేజి 11 అణాలు అదనం.

ఈ మందు ఆత్మనిగ్రహం సంపూర్ణంగా పాటిస్తామని వాగ్దానం చేసినవారికే పంపబడుతుంది. వివరములకు,

AKSIRI DAWAKHANA, (A. M.)
Kalan Mahal P. B. 41, DELHI.

ఫోన్ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly.

ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి



రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పౌను గోల్డుమిల్లులో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్ద బజారు, తిరుచినాపల్లి.

రాష్ట్ర వార్తలు

బళ్లారి

మ్యునిసిపల్ హైస్కూలులో విద్యార్థుల సమ్మర్దం హెచ్చుగా నున్నందున మ్యునిసిపల్ కౌన్సిల్ వారు కౌల్ బజారులో సెకండరీస్కూలు ప్రారంభించ నిశ్చయించారు.

చీపురుపల్లి

ఇండియన్ మెడికల్ ఎసోసియేషన్ ఆంధ్రశాఖవారు 9న దేవున్నాం దరినున్న చీపురుపల్లి గ్రామంలో ఉచిత వైద్యాలయం పెట్టినారు.

అనకాపల్లి

హిందీ ప్రేమీమండలివారు కోరుమిల్లి సూర్యనారాయణగారి అధ్యక్షతను హిందీ ఉపన్యాసపోటీ జరిపారు. పల్లెజీవితమా, నగరజీవితమా అనేవిషయమై పలువురు హిందీలో ఉపన్యసించారు.

చింతలపల్లి

తూర్పుగోదావరిజిల్లా చింతలపల్లి చేనేత పారిశ్రామిక మహాసభ కొండా సుబ్బారావుగారి అధ్యక్షతన 8న చింతలపల్లిలో జరిగినది. నేతబట్టలకు కంట్రోలు వద్దని తీర్మానించారు.

పునాదిపాడు

పునాదిపాడు విద్యార్థి కాంగ్రెసువారు చెరుకూరి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన సమావేశమైనపుడు పి. విష్ణువర్ధనరావుగారిని అధ్యక్షులుగను చెరుకూరి సుబ్బారావుగారిని కార్యదర్శిగను ఎన్నుకొన్నారు.

శ్రీకాకుళం

బాగువ పంచాయితీబోర్డు అధ్యక్షుడు యల్. యల్. పాణిగ్రాహిగారికి శ్రీకాకుళం సబ్ డివిజనల్ ఆఫీసరు సెలవు ఇవ్వమన్నారు.

శ్రీకూర్మంలో కూర్మనాథస్వామివారికి రత్నఖచిత కిరీటం సమర్పించడమైనది.

గుడ్లవల్లేరు

బట్టలవర్తకుల సంఘంవారు 9-న అన్నం సుబ్బారావుగారి అధ్యక్షతన సమావేశమై యీమ్మగంటి సూరయ్యగారిని అధ్యక్షునిగను, అన్నామిల్లి వీరభద్రరావుగారిని ఉపాధ్యక్షునిగను, కోట రంగారావుగారిని కార్యదర్శిగాను ఎన్నుకున్నారు.

చెన్నూరు

గూడూరుతాలూకా చెన్నూరులో రెండు మాసాలనుంచీ అంటువ్యాధులు ప్రబలినవి. నివారణోపాయమేమీ జరగకున్నందున గ్రామస్థులు పంచాయితీ ఆఫీసరుకు మహాజరర్జీ పంపుకున్నారు. మురికి గుంటలు మురికి కాలవలు శుభ్రం చేయించమని, పెంటకుప్పలను చిమ్మించమని, కలరా నివారణకు రెండునెలలవరకైనా శానిటరీ ఇన్స్పెక్టరును ఏర్పాటుచేసి మందులు తెప్పించి వ్యాధిని పోగొట్టమని అర్జీలో కోరారు. కలరాకు ఈ సంవత్సరం యిది మూడోదఫా.

బెజవాడ

చుండూరు వెంకటరెడ్డిగారి అధ్యక్షతన 8 సాయంత్రం హనుమంతరాయ గ్రంథమండలి ఆవరణలో అఖిలభారత హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి దేశపాండే గారు హిందూమహాసభ కార్యక్రమమును గురించి ఉపన్యసించారు. పౌరులు పలువురు సభకు వచ్చారు. జిన్నాగారు ఎన్నటికీ పాకిస్థానమును ఏర్పాటు చేయజాలరనీ, బుకాయింపువలన ఎక్కువ హక్కులను పొందగోరుతున్నారనీ దేశపాండే గారు చెప్పారు. కాంగ్రెసు ఆ బుకాయింపును లక్ష్యపెట్టి, విభజించి పాలించు అనే ప్రభుత్వానికి దోహదమిస్తున్నందుకు విచారించారు. సిమ్లా వైఫల్యానికి హిందువులు విచారించనక్కరలేదన్నారు. చుండూరు వెంకటరెడ్డిగారు హిందూమహాసభ కృషిని వివరిస్తూ రాజకీయంగా ముందుముందు ప్రాధాన్యం వహించగలదన్నారు.

కాకినాడ

తూర్పుగోదావరిజిల్లా నిమ్నజాతీయ విద్యార్థి సంఘ కార్యవర్గము 5న కే. అప్పారావుగారి అధ్యక్షతన సమావేశమై వచ్చే నవంబరులో అమలాపురంలో ద్వితీయ మహాసభ జరుప నిశ్చయించారు.

తూర్పుగోదావరిజిల్లా ఆహారసంఘం కలెక్టరు అధ్యక్షతన సమావేశమైనపుడు రేషను ప్రాంతాలలో బియ్యం సంగతి విచారించినతర్వాత కాకినాడలో కట్టెలకు రేషనింగు ఏర్పాట్లు జరుగుతున్నవని కలెక్టరు తెలిపారు.

ఇంతవరకూ కలెక్టరుగానున్న కిరూపాతుశెట్టిగారిస్థానే యస్. సి. రథోగారు వచ్చారు. చార్జీ పుచ్చుకొన్నారు.

కాకినాడలోని ట్రేడ్‌యూనియన్ల ప్రతినిధులు 4న సి. వి. కే. రావుగారి అధ్యక్షతన సమావేశమై కొత్త యూనియన్లను పెట్టే విషయము, పాతవాటిని బలపరచే విషయము ఆలోచించారు.

చిలకలూరిపేట

చిలకలూరిపేట రిక్రియేషన్ క్లబ్ సర్వసమావేశము 7-న జరిగినపుడు కాలిసెట్టి సద్గురుమూర్తిగారిని కార్యదర్శిగను, ఆకుల వెంకటరామయ్య, గ్రంథి పూర్ణచంద్రయ్య, రాచుమల్లు కనకయ్యగార్లను సభ్యులుగను, ఖాళీపడిన స్థానాలకు ఎన్నుకున్నారు.

పాలకొల్లు

పాలకొల్లు పట్న విద్యార్థిసంఘం రెండో వార్షిక మహాసభ వంకా సత్యనారాయణగారి అధ్యక్షతన 5, 6 తేదీలలో జరిగినవి. అత్యం నరసింహమూర్తిగారు సభను ప్రారంభించారు. పి. వి. కే. శేషావతారంగారు పతాకప్రతిష్ఠ చేశారు. స్కూల్ ఫైనల్ పాఠ్యగ్రంథాలు యింకా రాలేదు గనుక పాఠాలు తగ్గించాలని కోరుతూ తీర్మానించారు. 6 తేదీ రాత్రి వేడుకలు జరిపారు. పోటీలలో గెలిచిన వారికి బహుమతులిచ్చారు

తెనాలి

తెనాలి రైస్‌మిల్లు, కాటా-పనివారల సర్వసమావేశము కామని అయ్యన్నగారి అధ్యక్షతన 7న సమావేశమైనది. శర్మ, అనుయ్యగార్లు ఉపన్యసించారు. సభవారు కొన్ని తీర్మానాలు చేశారు.

తెనాలిపట్నం సోడా మిషన్ల యజమానులు 7న సమావేశమై వెల్లంపల్లి క్రిష్ణయ్యగారిని అధ్యక్షునిగను, లోయలక్ష్మీనారాయణగారు కార్యదర్శిగను, మరి అయిదుగురు సభ్యులుగను కార్యవర్గం ఎన్నుకున్నారు.

గొల్లప్రోలు

గొల్లప్రోలు ఫిర్కా చేనేత మహాసభ మహీధర జగన్మోహనరావుగారి అధ్యక్షతన 7న జరిగినది. నుంచు పెద్ద ఊరేగింపు జరిగినది. విషయనిర్ణయ సభానంతరము జరిగిన మహాసభలో పలువురు ఉపన్యసించారు. ఈ విధంగా తీర్మానించారు. కోత్తమగ్గాలకు నూలు కోటా వెంటనే ఇవ్వాలి. సర్కారువారు నూలుకొరత తీర్చను శ్రద్ధచేయాలి. మగానికి రెండు కాయలైనా కిర్సన్ నూనె ఇవ్వాలి. పనివారికి నష్టం లేకుండా నేతబట్టల ధరలు కంట్రోల్ చెయ్యాలి. కమ్యునిష్టులను తీసివేసే విషయమై జిల్లారాష్ట్ర సంఘాలు తిరిగి ఆలోచించాలి అని తీర్మానించారు.

గుంటూరు

గుంటూరు మ్యునిసిపల్ పనివారలు చేసిన ఆరోగ్యవార సందర్భమున డాక్టరు శంకర వెంకటరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. బ్రహ్మానందం, మునిస్వామిగారలు పట్న ఆరోగ్య పరిస్థితులు వివరించారు. 150 మంది పనివారలు ఆరోగ్యవారంలో ప్రజల నెలా సేవించినది తెలిపారు. సరియైన నీటివసతి, డ్రైనేజి స్కీములేకనే మలేరియా కలరా వ్యాధులు పీడిస్తున్నవని తెలుపుతూ సభాధ్యక్షుడు పనివారలుచేసిన సేవను మెచ్చుకున్నారు. నెలసరి కనీసజీతం పనివార్లకు రు 16 లు ఇవ్వాలని, ప్రావిడెంటుఫండు యివ్వాలని, పనిచేయలేని వృద్ధులకు భత్యం యివ్వాలని పురపాలక సంఘాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

నూజివీడు

నూజివీడు పట్న విద్యార్థి కాంగ్రెసు సాధారణసమావేశము ఆగస్టు 4న పలగాని గోపాలస్వామిగారి అధ్యక్షతన జరిగినపుడు 1945-46 సాలీనా కార్యవర్గం ఎన్నికలు ఈ విధంగా జరిగినవి: అధ్యక్షుడు: వంకదారు నారాయణమూర్తిగారు; ఉపాధ్యక్షుడు: సముద్రాల సూర్యనారాయణగారు; కార్యదర్శి. వి. పి. నరసింహారెడ్డిగారు; సహాయకార్యదర్శి: కొండూరు రామచంద్రరావు; సభ్యులు:— వల్లూరు రామారావు, ఇరవ వేంకట బాలకృష్ణరావు, క్రోసూరు పార్థసారథి, ఎలిశేరంగారావు, తిరుమలశెట్టి వేంకటేశ్వరరావు, కోలుసు ఆంజనేయులు, నాగపతి వేంకటేశ్వరరావు, కొండ సత్యనారాయణ, పద్మనాభుని వేంకటేశ్వరరావు గార్లు.

చీరాల

మద్రాస్ వర్తకులు ఇద్దరు నూలు పెట్టెలు ఏ రెంటినీ పర్మిట్ లేకుండా తీసుకుపోతున్న ఆ చోకే తెలిసి యూరన్ టెక్స్‌టైల్ కంట్రోలు ఆఫీసరు రైలు స్టేషనులో సరకు నూలుపెట్టెలు స్వాధీనపరచుకొని వారిపై కేసులు దాఖలు చేశారు.

అన్నం. ఆదినారాయణగారి అధ్యక్షతన చీరాల విద్యార్థి కాంగ్రెసువారు తిలక్ వర్ధంతి సభచేశారు.

ఎలమంచిలి

బర్మా కాందిశీక అనాథ శరణాలయ ప్రారంభోత్సవము ఆగస్టు 6 సాయంత్రము దిసుమర్తి రామస్వామిగారి అధ్యక్షతన విశాఖ జిల్లాకలెక్టరు యస్. జోసెఫ్ రెడ్డిగారు చేశారు.

నరసాపురం

ఆగస్టు 9 సాయంత్రం జండా చౌకులో సింగంశెట్టి సుబ్బారావుగారి అధ్యక్షతన బహిరంగసభజరిగింది. పైడిమర్రి సూర్యప్రకాశరావుగారు ఆగస్టు తీర్మానం చదివారు. నోటీసి శ్రీరాములుగారు స్వర్గస్థులైన వీరులను స్మరించారు

మేము రు. 1,000 సవాలుచేస్తాము
ఒక అద్భుత సృష్టి
WE CHALLENGE Rs 1,000
A WONDERFUL INVENTION
MAGIC RING

మా ఉంగరం మాజికు, మెస్మరిజం వవదు సహాయంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవా రెవరైనాసరే అతడు తలచుకున్నది ఎంతకష్టమైనదైనాసరే, చేతికి చిక్కనిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుండైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమంటదు. మీరు ప్రేమ విషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలో జయం పొందుతారు. కావలసినంత డబ్బుసంపాదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాటు ఉపయోగించి దీని అద్భుతఫలితాలు తొలిరాత్రే కనిపెట్టండి. ఖరీదు రు. 1-15-0. 3 రు 5 లు. 12 దర రు. 18 మాత్రమే. ప్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అధికం. 2 (2-102)
పనిచేయలేదని ఋజువైతే ఖరీదు వాపసుచేస్తాం.
MOHINI BHANDAR, P.B. 233, LAHORE



జిల్లా ఏజంట్లు కావలెను.

ఈశ్వర్సు "గనోక్సాల్"
అన్నిసెగలనుఅద్భుతముగాకట్టించును
(అన్నిమందుల షాపులలో)
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

రిక్రూటుమెంటు

రాయల్ భారత్ విమానదళము, తదితర డిఫెన్సు సర్వీసులలో గ్రౌండ్ పనులయందు చేరగోరు అభ్యర్థులను సందర్శించి సెలెక్టుచేసికొనుటకు అసిస్టెంటు రిక్రూటింగు ఆఫీసరు (విమానశాఖ) గారు దిగువ స్థలములందు ఆయా తేదీలలో పర్యటన చేయుదురు

పట్టణాల పేర్లు.	సందర్శించు తేదీ.	స్థలము.
మచిలీపట్టణము	1945 ఆగస్టు 14, 15, 16.	ట్రావెలర్సు బంగాళా.
గుంటూరు	,, ,, 17, 18, 19, 20	డిట్టో
సత్తెనపల్లి	,, ,, 21, 22	డిట్టో
రేపల్లి	,, ,, 23, 24, 25	డిట్టో

17½ నుండి 38 సం॥ వరకు వయసుగల అభ్యర్థులు తమ విద్యా యోగ్యతా పత్రములతో హాజరు కావలెను.

O. C. AIR FORCE RECRUITING,
T. P. Southern Area, BANGALORE.

డి. ఎం. ఎం. స్పెషల్ జవ్వాది వత్తులు.
(జవ్వాది వత్తులలో శ్రేష్ఠమైనవి)

రిజిష్టర్డు — MUDDANNA & SONS D DMM M B CITY — ట్రేడ్ మార్కు

ఆహ్లాద కరమైనవి
మంచి పరిమళయుతమైనవి
అంటువ్యాధులను రానీయవు

దేవాలయములు, మసీదులు, చర్చిలలోని పూజలకు అవసరమైనవి.
పండగలలోను, విందులలోను, నాటకాలలోను భోగకరములైనవి.
ఒకసారి వాడిన వీటి గుణము మీకే తెలియును.

24 తులాల డబ్బి రు. 12/-

ఎం. ముద్దన్న అండ్ సన్సు,
పర్ఫ్యూమర్సు
158, అవెన్యూరోడు. బెంగుళూరుసిటీ.
జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

W. P. S. M. M 1

సాంఘిక
దోషమును
సరిదిద్దు విధము..

రెండేండ్లకుపూర్వము బ్లాక్‌మార్కెట్టులలో చాలఅన్యాయము జరుగుచుండెను. వస్తువుల ధరలు ఎక్కువగా పెరిగిపోయెను. ధనికులకుకూడ జీవితమునకు అత్యావశ్యకమైన వస్తువులను కొనుటకు తమ ఆదాయమునకు మీరిపోయెను, అప్పుడు ప్రభుత్వపు కంట్రోలు వచ్చినది. దీనికి రోడు ధరలను తగ్గించవలెనను ప్రజల ఆందోళన. వారు సఫలులగుచున్నారు, అధిక లాభాలచవులెందరో ఇప్పుడు జైలులో వున్నారు వారి సరుకంతయు సర్కారు స్వాధీనమైనది. గనుల తగ్గుచున్నవి.

మరి, మీరెట్లు సహాయముచేయగలరు

ఏవస్తువుకైనను ఎక్కువడబ్బిచ్చుటకు నిరాకరించుడు. ఈదురలవాటును.ఇంకను సాగించుచున్న వర్తకులపై దగ్గరగానుండు పోలీసుస్టేషన్‌లో, రిపోర్టుచేయుడు. మీరందరుకలసి యోచించి ఈ అన్యాయము తలెత్తకుండ చేయుటకు ప్రచర్య తీసుకొనుడు. ఇతర స్త్రీ పురుషులు కూడ ఇదేవిధముగాచేయునట్లుచేయుడు.
AAA 155

బ్లాక్‌మార్కెట్టులో
ఎక్కువ డబ్బివ్వనని చెప్పడు
- అప్పుడు బ్లాక్‌మార్కెట్టేయుండదు

(భారత ప్రభుత్వపు ఇన్‌ఫర్మేషన్ మరియు బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారిచే ప్రచురింపబడినది.)



"నాందిరితా, నాకు తెలియును. ఈ సంవత్సరము నాకు 55 ఏండ్లు నిండినవి. నేను ఉద్యోగమునుండి రిటైరు అయితిని. ఆ విషయమై నేను చింత పెట్టుకొని యుంటినా? ఏ మాత్రమును లేదు. నేను ఉద్యోగమునుండి విరమించు సమయములో నా జీవితమైన డబ్బు చింతలు లేకుండుటకు గాను, తగినంత ధనమును నిలువ చేసితిని. ఇది ఏ విధముగ చేసితిని? చాల సూక్ష్మము డబ్బు నిలువచేయు అభ్యాసము చిన్నతనములోనే అలవరుచు కొంటిని. ఆ కాలములో నేను పెద్ద జీతము సాధించలేదు కాని, ప్రతి నెలయును కొంత సొమ్ము నిలువచేసి భద్రమైన పెట్టుబడులకు వినియోగించితిని

1000 రూపాయలవరకూ కాని, 5000 రూపాయలవరకూ గాని ధనమును నిలువచేయుట ప్రతివారికీ సాధ్యముకాదు తమ ఆర్జనలో ఖర్చులుపోగా కొద్ది రూపాయలు మిగిలినా అవి వెనుకవేయుట దండుగయని తరచుగా చాలమంది అభిప్రాయము. కాని అది తప్పు అభిప్రాయము. సుఖకరమై, జయప్రదమైన జీవితమును సాగించుట సూక్ష్మరహస్యము—ప్రతిమాసమును ఎంతయో కొంత సొమ్ము, స్వల్పమైననూ సరియే, వెనుక వేయుటయే. ఈ స్వల్పమొత్తములు నానుకాను సకాలములో అత్యంత ఉపయోగకరమైన మొత్తముగా పెరుగుట చూచి ఆశ్చర్యపడుదురు. నిత్యమునిలువచేయుటయే మార్గము

రేపటికై నేడే జాగ్రత్త వహింపుము
చేతనైనంత పొదుపు చేయుము

కాని, నీ నిలువ సొమ్ము భద్రమై, నీ అవసరమునకు అందు బాటులోనుండు, మార్గములలో పెట్టుబడిగా వినియోగించుట శ్రద్ధ యందుంచుకొనుము.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు, ప్రభుత్వపు అప్పులు పోస్టు ఆఫీసు సేవింగ్సు బ్యాంక్ అక్కౌంట్లు, ఇన్స్యూరెన్సు కోఆపరేటివ్ సొసైటీలు, సేవింగ్సు బ్యాంక్ ఎకౌంట్లు—వానియందు కొంచెము చిన్న మొత్తములను గూడ నీవు పెట్టుబడి పెట్టవచ్చును. నీ ధనము భద్రముగానుండి కాలము గడచిన కొలది వృద్ధిపొందును. సరకులు, తయారు వస్తువులు, ధాన్యములు, భూములు, ఆస్తులు, కొని నీ ధనమును నష్టపరచుకొనవద్దు. దాని విలువ రానురాను క్షీణించుట కద్దు, భవిష్యత్తునకై భద్రముగా నిలువచేయుము.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా పైనాన్సు డిపార్టుమెంటు వారిచే ప్రచురింపబడినది.

AAA 152

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press.
No. 7, Thambu Chetty Street, G. T. Madras.